క్లుప్తంగా

ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరి

పుట్లూరు: రబీలో పంటలను సాగు చేసిన రైతులు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి కాత్యాయని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలవ్యాప్తంగా రబీలో 17,920 ఎకరాల్లో పంటలను సాగు చేయగా ఇప్పటి వరకు 11,770 ఎకరాలు నమోదు చేశామని పేర్కొన్నారు. పీఎం కిసాన్ కింద ఈకేవైసీ నమోదు చేసుకోని రైతులు ఈ నెల 15లోగా చేయించుకోవాలని సూచించారు.

రోడ్డు పనులు ప్రారంభం

యల్లనూరు: శనగలగూడూరు నుంచి యల్లనూరు వరకు ప్రధానరోడ్డు పనులను ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపులా జేసీబీతో ముళ్ల కంపలను తొలగించడంతోపాటు రోడ్డుపై గుంతలను పూడ్చేస్తున్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు పనులు చేపడుతున్నట్లు ఆర్అండ్‌బీ అధికారులు తెలిపారు.

రైతులకు ప్రభుత్వ అండ



స్ప్రింక్లర్ల లోడ్‌ను గ్రామాలకు పంపుతున్న దృశ్యం

గుంతకల్లు: ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెలగొండ, పులగుట్టపల్లి గ్రామాల రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్పు పరికరాలు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కోసం ప్రవేశ పెట్టి ప్రతి పథకాన్ని సదినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేత పాటిల్ జయరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి చేయూత

గుత్తి: పట్టణంలోని 16వ వార్డు కూరగాయల మార్కెట్ వద్ద నివాసముంటున్న క్యాన్సర్ బాధితుడు నల్లబోతుల ప్రకాష్‌కు వైఎస్సార్ సీపీ నాయకులు చేయూతనిచ్చారు. 16వ వార్డు కౌన్సిలర్ నరేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు షఫీ, వెల్డింగ్ రోఫ్ తదితరులు మంగళవారం ప్రకాష్ ఇంటికి వెళ్లి రూ.10.500 నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకాష్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు ఇన్‌చార్జ్ సునీల్, సీనియర్ నాయకులు వడియాల మస్తాన్, పూల మహమ్మద్, వెల్డింగ్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాల పనులు ప్రారంభించండి

యల్లనూరు: మండలంలోని గొడ్డుమర్రి, జంగంపల్లి గ్రామాల్లోని చెత్తసంపద నుంచి సంపద తయారీ కేంద్రాల(ఎస్‌డబ్ల్యుపీసీ) పనులను మొదలు పెట్టాలని సచివాలయ సిబ్బంది, కాంట్రాక్టర్‌ను ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, ఈఓఆర్డీ విజయశేఖర్‌నాయుడు ఆదేశించారు. మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అన్ని చెత్తసంపద కేంద్రాలతోపాటు నిర్మాణానికి స్థల సమస్య ఉండటంతో గొడ్డుమర్రి, జంగంపల్లిలో చెత్త సంపద పనుల ప్రారంభించలేదన్నారు. వీలైనంత త్వరగా పనులు మొదలు పెట్టాలని కోరారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

గుత్తి రూరల్: అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దార్ మహబూబ్ బాషాకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి నిర్మల, యూనియన్ నేతలు శోభారాణి, నాగరత్న, పార్వతి, బావమ్మ పాల్గొన్నారు.

తాడిపత్రి: తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం డీటీ ఆంజనేయప్రసాద్‌కు అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26 వేలు, ఫేస్ యాప్ రద్దు, సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంపు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని కోరారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



దోమల మందు పిచికారీ చేస్తున్న దృశ్యం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లెల లక్ష్మిదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రంగయ్య ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటేషన్ సిబ్బంది మురుగు కాలువలు శుభ్రం చేశారు. అలాగే పట్టణంలో దోమల నిర్మూలనకు మురుగు కాలువల్లో మందు పిచికారీ చేశారు.

నవరత్నాలు.. సంక్షేమ చిహ్నాలు



లక్షుంపల్లెలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పామిడిలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

యాడికి: నవరత్నాలు.. సంక్షేమానికి చిహ్నాలని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మానస పుత్రికలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అభివర్ణించారు. అర్హతలున్న ప్రతి ఒక్కరికీ కులం, మతం పార్టీ కండువా చూడకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని తెలిపారు. మంగళవారం ఉదయం లక్షుంపల్లెలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. ఆయా కాలనీల్లో విద్యుత్ సమస్యలు రాగా వాటిని పరిష్కరించాలని ఏఈ రాజారామ్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగన్ అందిస్తున్న పాలనను స్వాగతిస్తే చంద్రబాబు గౌరవం పెరిగేదన్నారు. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ 11 మందిని పొట్టన పెట్టుకున్న చంద్రబాబుతో కలిసి రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, దాన్ని అంతమొందించాలని వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పేదలకు న్యాయం చేయడం రాక్షస పాలనా అని ప్రశ్నించారు. ఎవరిది రాక్షస పాలన అనేది ప్రజల్లోకి వస్తే తెలుస్తుందన్నారు.

వైస్ ఎంపీపీ చెన్నప్ప సర్పంచు పద్మనాభరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మిదేవి, తహసీల్దార్ అలెగ్జాండర్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి నాయకులు బలరాముడు, విజయ్, జయరామిరెడ్డి, కిరణ్‌కుమార్ రెడ్డి, శాంతారెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయరంగారెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, రఘురాథరెడ్డి, విశ్వనాథరెడ్డి, కోనా జగదీశ్వర రెడ్డి, కోనా వెంకటశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జానకమ్మ మృతదేహానికి నివాళి

వి. కొట్టాలపల్లెలో వేముపాడు ఉప సర్పంచు ప్రసాద్ తల్లి జానకమ్మ(72) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఉదయం కొట్టాలపల్లెకు చేరుకొని జానకమ్మ మృతదేహంపై పూలమాల ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రసాద్ కుటంబ సభ్యులను పరామర్శించారు.

జగనన్నతో సువర్ణయుగం

- ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సువర్ణయుగాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం అంబేడ్కర్‌కాలనీ, నాగులకట్టవీధి, ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా వీధుల్లో ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని ఆయన ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా స్థానికులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, ఈఓ సుధాకర్‌కు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను సైతం నెరవేరుస్తూ సీఎం జగన్ జనరంజక పాలన సాగిస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ ముందుకు సాగుతోందన్నారు. దీన్ని ఓర్వలేని టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన ప్యాకేజీ పుత్రుడు, జనసేన నేత పవన్ కళ్యాణ్‌ను ప్రభుత్వంపై బురదజల్లేందుకు యత్నిస్తున్నారన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ జానకిరామిరెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ గౌరప్ప, మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూధన్‌రెడ్డి, నాయకులు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, ఆర్‌సీ వెంకట్రామిరెడ్డి, బీ ఆసిఫ్, బీసీ సెల్ పట్టణ కన్వీనర్ చీమల నగేష్, ఓసీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమ్మెత లక్ష్మి, బోయ రామచంద్ర, బీకే అన్వర్‌బాషా, అబ్దుల్ రజాక్, కే మహబూబ్‌బాషా, అనుంపల్లి సూరి, ఈశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి, వెంకటసాయి గుప్తా, హరినాథ్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, ప్రసాద్, శివ, ఫక్రుద్దీన్, ఆదాంఖాన్, వెంకటేష్, షెక్షావలి, మధుసూధన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ



మహిళలకు బహుమతులను అందిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

గుంతకల్లుటౌన్: జగనన్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా మున్సిపల్ కౌన్సిల్ సహకారంతో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలు ఘనంగా జరిగాయి. మంగళవారం పట్టణంలోని 22,13,15,20,29,36,8 వార్డుల్లో నిర్వహించిన పోటీల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సందేశాత్మక, సంక్రాంతిని ప్రతిబింబించే రంగవల్లులను అందంగా తీర్చిదిద్దారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి ముగ్గులను పరిశీలించి ప్రతిభ కనబరిచిన ముగ్గురికి వార్డు కౌన్సిలర్ల సహకారంతో బహుమతులు అందజేశారు. కౌన్సిలర్లు అరుణ, చాంద్‌బాషా, వార్డు ఇన్‌చార్జ్‌లు హరినాథ్ రెడ్డి, టి.గోపి, ఎల్లప్ప, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం భవానీ, సీఓలు పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్ : స్థానిక సంజీవనగర్ ఫస్ట్ రోడ్డులోని కిడ్స్ వేవ్ ప్లే స్కూలులో మంగళవారం హెచ్ఎం అనితరెడ్డి అధ్యక్షతన ముందస్తు సంక్రాంతి రంగవల్లుల పోటీలు జరిగాయి. పోటీల్లో అత్యంత ప్రతిభ కనపరచిన విద్యార్థినులు, మహిళలకు తహసిల్దార్ మునివేలు, మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్‌మియా, సీఎస్‌డీటీ రాజా ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.

టెంకాయల వేలంలో రూ.8.15 లక్షల ఆదాయం



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

గుత్తి రూరల్: తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో ఏడాది పాటు టెంకాయల విక్రయానికి మంగళవారం నిర్వహించిన వేలం ద్వారా రూ.8.15 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ దేవదాసు, ఇన్‌స్పెక్టర్ రామతులసిలు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి వచ్చే ఏడాది పుష్యమాసం నెలాఖరు వరకూ ఏడాది పాటు ఆలయ ఆవరణలో టెంకాయల విక్రయానికి నిర్వహించిన పాటను పెద్ద పప్పూరు మండలం తిమ్మనచెరువుకు చెందిన నాగరాజు రూ.8.15లక్షలకు వేలం పాటని దక్కించుకున్నా డు. గతేడాది రూ.6.50 లక్షలకు వేలం పోగా ఈ ఏడాది ఆలయానికి రూ.1.65లక్షలు అదనపు ఆదాయం సమకూరింది. ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 7 వరకూ జరిగే రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు టెంకాయల విక్రయానికి రూ.4.21 లక్షలకు వేలం దక్కించుకున్నారు. మాజీ జెడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, సిబ్బంది రామకృష్ణ, బాలు మోహన్ పాల్గొన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి



రవీంద్రారెడ్డితో కలిసి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పట్టభద్రులను కోరారు. మంగళవారం ఆయన రవీంద్రారెడ్డితో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుత్తి: పట్టణంలోని మోడల్ స్కూల్లో మంగళవారం పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులు, అధ్యాపకులను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ విశాలాక్షి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, రిటైర్డ్ లెక్చరర్ కొండారెడ్డి, ప్రభుత్వ సంఘాల ప్రతినిధులు వెన్నపూస రాం భూపాల్ రెడ్డి, వెన్నపూస చంద్రారెడ్డి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: పెద్దవడుగూరు మండలంలో తలపెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైఎస్సార్‌సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పెద్దవడుగూరు మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే, తన తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 26 నుంచి పెద్దవడుగూరులో పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమం విజయవంతమయ్యేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం పాదయాత్ర రూట్‌మ్యాప్‌పై చర్చించారు.

కలెక్షన్ సెంటర్లకు రాయితీ



కొప్పలకొండలో చీనీ తోటను పరిశీలిస్తున్న ఏడీ నరసింహారావు

గార్లదిన్నె: ఉద్యానశాఖ ద్వారా రైతు సంఘాలకు పరికరాలు, కలెక్షన్ సెంటర్ల ఏర్పాటుకు రాయితీ ఇస్తామని ఉద్యాన శాఖ ఏడీ నరసింహారావు పేర్కొన్నారు. మంగళవారం కొప్పలకొండ, కెకె తండా, కమలాపురంలో చీనీ పంటలను ఉద్యాన శాఖ ఏడీ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్ల మొదళ్లకు బోర్డో మిశ్రమాన్ని పూయాలన్నారు. వేరుకుళ్లు తెగులు నివారణకు రైతులంతా బోర్డో మిశ్రమం పద్ధతి పాటించాలన్నారు. ఉద్యానశాఖలో రైతులు సంఘాలుగా ఏర్పాటు చేసుకుంటే వ్యవసాయ పరికరాలకు, కలెక్షన్ సెంటర్లకు 75 శాతం రాయితీ ఇస్తున్నామన్నారు. జిల్లాలోని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి చందన, వీహెచ్ఏలు అమని, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టండి



ఇల్లూరులో ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ వేణుగోపాల్ రెడ్డి

గార్లదిన్నె: ఉపాధి పనులు పారదర్శంగా చేపట్టాలని డ్వామా పీడీ వేణుగోపాల్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. మంగళవారం ఇల్లూరులో ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద రైతులకు ఉపయోగపడేలా నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. ప్రతి కూలీకి రోజుకు రూ.257 వేతనం లభించేలా చూడాలన్నారు. అడిగిన వెంటనే పనులు కల్పించాలన్నారు. అనంతరం గ్రామంలో చేపట్టిన సప్లయ్ ఛానల్ పనులు పరిశీలించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గార్లదిన్నె, శింగనమల, పెద్దవడుగూరు, పామిడి, గుత్తి మండలాలకు సంబంధించిన ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డ్వామా ఏపీడీ విజయ్‌కుమార్, ఎంపీడీఓ విజయ భాస్కర్, ఏపీఓ నాంచారమ్మ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

తాడిపత్రి టౌన్: కూలీలకు ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించాలని సీపీఐ నాయకుడు రంగయ్య కోరారు. స్థానిక ఏపీడీ కార్యాలయంలో మంగళవారం ఏపీఓకు వినితి పత్రం అందజేశారు. పనిలో ప్రమాదవశాస్తు మృతి చెందిన కూలీ కుటుంబానికి రూ 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు.

సచివాలయ సిబ్బంది సక్రమంగా పని చేయాలి



శింగనమల : సిబ్బందితో మాట్లాడుతున్న డివిజనల్ అభివృద్ధి అధికారి ఓబులమ్మ

శింగనమల: ప్రజలకు అందుబాటులో ఉంటూ సక్రమంగా అందించాని సచివాలయ సిబ్బందిని డివిజనల్ అభివృద్ధి అధికారి ఓబులమ్మ ఆదేశించారు. శింగనమల, సోదనపల్లి, సలకంచెరువు గ్రామ సచివాలయలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయాల్లో రికార్డులను పరిశీలించారు. లబ్ధిదారుల వివరాలను సచివాలయ నోటీస్ బోర్డ్‌లో ఉంచాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఎంపీడీఓ నిర్మలాకుమారి, ఈఓఆర్‌డీ శివ నారాయణరెడ్డి ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

యాడికి: యాడికి మేజర్ పంచాయతీలోని 5 సచివాలయాల సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని డీఎల్‌డీఓ ఓబుళమ్మ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని 3,4 సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె పంచాయతీ కార్యదర్శులతో పారిశుద్ధ్య పనులపై చర్చించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు రామ్‌సతీష్, రమేష్‌రెడ్డి, శోభారాణి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

కమ్యూనిటీ టాయిలెట్లు శుభ్రంగా ఉంచండి



17వ వార్డులో కమ్యూనిటీ టాయిలెట్లను పరిశీలిస్తున్న కమిషనర్ శేషన్న

గుంతకల్లుటౌన్: పట్టణంలోని పలు కాలనీల్లో ఉన్న కమ్యూనిటీ టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం ఆయన 15, 17, 23 వార్డుల్లోని కమ్యూనిటీ టాయిలెట్లను పరిశీలించారు. చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కమ్యూనిటీ టాయిలెట్ల పరిసరాల చుట్టూ రోజూ పినాయిల్, బ్లీచింగ్ వేయించాలని శానిటరీ సెక్రటరీలకు సూచించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన జగనన్న లేఔట్లల్లో ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు.

భక్తిశ్రద్ధలతో సహస్ర మోదక హోమం

అనంతపురం కల్చరల్: లంబోధరా నమో నమః ..అంటూ జిల్లా కేంద్రంలోని గీతామందిరం మార్మోగింది. మంగళవారం సంకష్ట హర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని 150 జంటలతో సహస్ర మోదక గణపతి హోమం ఘనంగా జరిగింది. వేదపండితులు వేర్వేరుగా ఏర్పాటు చేసిన హోమ గుండాల వద్ద వేదమంత్రాలతో హోమాన్ని శాస్త్రోక్తంగా చేయించారు. వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరణ చేసిన వినాయకుడికి 1000 కుడుములు సమర్పించారు.

రేపు వివేకానంద వేషధారణ పోటీలు

గుంతకల్లుటౌన్: స్వామీ వివేకానంద 160వ జయంతి సందర్భంగా గురువారం ఉదయం 10 గంటలకు హౌసింగ్ బోర్డులోని వివేకానంద పార్క్‌లో విద్యార్థులకు స్వామి వివేకానంద వేషధారణ పోటీలను నిర్వహిస్తున్నట్లు రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వంకదారు ప్రదీప్, డిష్‌రాము మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. విజేతల్లో మొదటి ముగ్గురికి నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనదలచిన వారు 88974 03399 నంబరులో సంప్రదించాలని కోరారు.

నేడు పామిడిలో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

పామిడి: స్థానిక బైపాస్‌లోని తహసీల్దార్ కార్యాలయం సమీపం నుంచి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు కోరాయి.

రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గుత్తి: పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో మంగళవారం రెడ్డి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం నేత, రాయలసీమ విమోచన సమితి జిల్లా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వేమన జయంతిని ప్రభుత్వం సెలువు దినంగా ప్రకటించాలన్నారు. వేమన గొప్పతనాన్ని తెలియజేసేందుకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో పొందు పరచాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు సీతారామిరెడ్డి, హరనాథ్‌రెడ్డి, నాగేంద్రరెడ్డి, కాశీరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో టెక్ విద్యార్థుల ప్రతిభ

తాడిపత్రి: అనంతపురం పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 5 నుంచి 7 వరకు జరిగిన రీజనల్ స్పోర్ట్స్ మీట్‌లో టెక్ ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఈవీ సుబ్బారెడ్డి మంగళవారం తెలిపారు. మొత్తం ఆరుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. 800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ, ట్రిపుల్ జంప్‌లో ద్వితీయ, లాంగ్ జంప్‌లో తృతీయ, షటిల్‌లో ద్వితీయ, హైజంప్‌లో తృతీయ స్థానం సాధించారన్నారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ సురేష్‌రెడ్డి, డీఏఏ నటరాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భానుప్రసాద్, విభాగాధిపతి రఘునాథరెడ్డి తదితరులు అభినందించారు.

ముందు జాగ్రత్తలతో తెగుళ్ల నివారణ



బి.పప్పూరులో పొలాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

నార్పల: ముందు జాగ్రత్త చర్యలతో పంటల్లో తెగుళ్లను నివారించుకోవచ్చని ఏఓ ముస్తఫా పేర్కొన్నారు. మంగళవారం బి.పప్పూరులో పలు వేరుశనగ, మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు వేరుశనగ, మొక్కజొన్న పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధుతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీ శైలజకుమారి, కేవీకే శాస్త్రవేత్త శశికళ, ఏఓలు రెహానా బేగం, శంకర్‌నాయక్, పెద్దిరెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

శివ మాలధారులకు అన్నదానం



భిక్ష చేస్తున్న శివ మాలధారులు

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయంలో మంగళవారం శివ మాలధారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. రోజూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని శివమాలధారులు సద్వినియోగం చేసుకోవాలని సంఘం కోరింది.